# శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)

ఇ.నెం. 1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 60.

☎:9490513438, 9849011009

email: sjssstrust@gmail.com

www.sjssstrust.org




## బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మానుష్ఠాన శిక్షణకై

## 06-05-2026 నుండి 17-05-2026 వరకు

# 14 వ వేసవి శిక్షణా శిబిరము

ఆస్తికమహాశయులకు విజ్ఞప్తి.

బ్రాహ్మణ బాలురకు సకాలమున ఉపనయనము జరిగి - వారు స్వధర్మానుష్ఠానపరులు అగుట వారికి, వారి కుటుంబములకే కాక లోకమునకు అంతటికినీ శుభకరము.

**గాయత్రీమాత్రసారోఽపి న చ దుర్బ్రాహ్మణో భవేత్**

బ్రాహ్మణులందరు కనీసము సంధ్యావందనము, గాయత్రీ జపమును మానకుండా చేయుచో, అట్టివారికి దౌర్బ్రాహ్మణ్యము రాదని మహర్షులు నిర్ణయించిరి.

**సంధ్యా ముపాసతే యే తు సతతం సంచితవ్రతాః।**
**విధూతపాపా స్తే యాన్తి బ్రహ్మలోక మనామయమ్॥**

క్రమము తప్పక సంధ్యావందనమును త్రికాలములందు శ్రద్ధగా చేయువాడు, అన్నిపాపముల నుండి విముక్తుడై, పునరావృత్తిరహిత బ్రహ్మలోకమును పొందును.

**విప్రో వృక్షః తస్య మూలం హి సంధ్యా వేదా శ్శాఖాః ధర్మకర్మాణి పర్ణాః।**
**తస్మాన్మూలం యత్నతో రక్షణీయం ఛిన్నే మూలే నైవ శాఖాః న పర్ణాః॥**

విప్రుడు (ద్విజుడు) వృక్షము. దానికి సంధ్యలు వ్రేళ్ళు (మూలములు), 4 వేదములు ఆ వృక్షమునకు శాఖలు. ధర్మకర్మలు దానికి ఆకులు. కనుక, వ్రేళ్ళను (మూలములను) జాగ్రత్తగా రక్షింపవలయును. (అనగా సంధ్యావందనమును తప్పక ఆచరించవలయును. మూలములు నష్టమైనచో, వృక్షమూ ఉండదు, కొమ్మలూ ఉండవు. అలాగే, సంధ్యావందనమును ఆచరించనిచో ద్విజుడు మిగలడు, వేదములు నష్టమగును.

**ఉద్యన్త మస్తంయన్త మాదిత్య మభిధ్యాయన్ కుర్వన్ బ్రాహ్మణో విద్వాన్ సకలం భద్ర మశ్నుతే**

ఎవరైతే, ఉదయాస్తమయములలో సూర్యుడిని ధ్యానిస్తూంటారో (సంధ్యావందనమును చేయుదురో), అట్టి వారు అన్నివిధములైన శుభములను పొందగలరని వేదములోనే చెప్పబడింది.

ఒకవేళ, ఏ బ్రాహ్మణుడైతే ఈ సంధ్యావందనమును చేయడో, అట్టి వాని స్థితిని వర్ణిస్తూ కూర్మాది పురాణాలలో ...

**యోఽన్యత్ర కురుతే యత్నం ధర్మకార్యే ద్విజోత్తమః।**
**విహాయ సంధ్యాప్రణతిం స యాతి నరకాయుతమ్॥**
**సంధ్యాహీనోఽశుచి ర్నిత్య మనర్హ స్సర్వకర్మసు।**
**యదన్యత్కురుతే కర్మ న తస్య ఫలభాగ్భవేత్॥**

సంధ్యావన్దనమును ఆచరించనివాడు సదా అపవిత్రుడనీ, సర్వధర్మకర్మలకు అనర్హుడనీ, ఇతర పుణ్యకర్మలను ఎన్ని చేసిననూ, ఆ ఫలములను సంపూర్ణముగా పొందలేడనియూ వర్ణించబడినది.

అందువల్ల, బ్రాహ్మణ బాలురకు సకాలమున ఉపనయనము జరిగి - వారు స్వధర్మానుష్ఠానపరులు అగుట వారికి, వారి కుటుంబములకే కాక లోకమునకు అంతటికినీ శుభకరము.

కానీ, కాలమాన పరిస్థితులలో ఇది చాలా కష్టముగా ఉన్నది. సకాలమున ఉపనయనము అయిన వారికి కూడా సంధ్యావందనాది కనీస ధర్మానుష్ఠానమును ఆచరించగలుగుట, మనలో చాలా మందికి సాధ్యమగుట లేదు.

ఇట్టి స్థితిలో, ఉపనయనము అయిన బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మల యందు అవగాహన కల్గించుటకు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా, గత 13 సంవత్సరములుగా శిక్షణను ఇస్తున్నట్లే, ఈ సంవత్సరము కూడా వేసవి శిక్షణా శిబిరము ఏర్పాటు చేయవలెనని - భగవత్ప్రేరణతో శ్రీ జనార్దనాన్ద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు వారు సంకల్పించారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు హైదరాబాదులోని కుంట్లూరులో గల శ్రీ వేదవ్యాస పాఠశాల ప్రాంగణములో ఏర్పాటు అయినది. కాగా, వేదాధ్యయన - అధ్యాపకత్వాలను తపస్సుగా ఆచరించి, రక్షించుట ద్వారా మన వైదిక సంస్కృతిని పునరుద్ధరించుకొనుట, కాపాడుకొనుట మరియు అభివృద్ధి చేసుకొనుటలో శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ ఎంతో కృషి చేస్తూ విద్యార్థులను ఉత్తమ విద్వాంసులుగా తీర్చిదిద్దుతున్న విషయము కూడా అందరకూ విదితమే.

ఈరకంగా వేదాధ్యయన, అధ్యాపన తపస్సులు నిర్విరామంగా కొనసాగుచున్న ఈ పవిత్ర ప్రాంగణములో ఈ శిక్షణా శిబిరమును నిర్వహించుకొనుటకు అన్నివిధాల సహకరించుచున్న శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ కార్యవర్గము వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

అందువల్ల, ఆస్తికులందరు దీనికి సర్వవిధములుగ సహకరించి, ఉపనయనము అయిన మీ చిరంజీవులను ఈ శిక్షణకు పంపి ఈ ప్రయత్నమును జయప్రదము చేయగలరని ప్రార్థన. ఈ శిక్షణ ఋక్ శాఖీయులకు, కృష్ణయజుర్వేద తైత్తిరీయ శాఖీయులకు మాత్రమే ఏర్పాటు చేయడమైనది. మున్ముందు తదితర శాఖలకు కూడ విస్తరించవలెనని ప్రయత్నము.

ప్రస్తుతము ఈ శిబిరమున 50 మందికి తగిన ఏర్పాట్లు ఉన్నవి. కనుక, ఆసక్తి గలవారు ముందుగా తమ చిరంజీవుల పేర్లను (14 సంవత్సరములో లోపు వయసు గల వారిని మాత్రమే) నమోదు చేయించుకోగలరు.

వటువులను **05-05-2026** మంగళవారము నాటి సాయంకాలము గం ॥ 03:00 నకే శిబిరమునకు తీసుకొనిరాగలరు. శిక్షణ **06-05-20256** బుధవారము ప్రాతఃకాలము నుండి ప్రారంభము అగును.

ఇందుచేరిన వటువులు ఈ 12 రోజులు ఇచటనే ఉండవలెను. ఉచిత నివాస భోజన సౌకర్యము ఏర్పాటు అయినది. శిక్షణ వివరములు ప్రక్కపుటలో ఉన్నవి.

**విద్యార్థులు, వారల తల్లిదండ్రులు కూడా ట్రస్ట్ వారి నియమములకు అనుగుణంగా సహకరించగలరు.**

17-05-2026 ఆదివారము నాడు ప 08:00 నుండి శిబిరములో పాల్గొన్న విద్యార్థులకు పరీక్షలు, ప 11:00 నుండి సమాపనోత్సవ సభ, జయపత్రికల ప్రదాన కార్యక్రమములు, ప్రసాద వితరణ ఉండును. ఈ సభకు ఆస్తిక మహాశయులు అందరు సకాలమునకే విచ్చేసి కార్యక్రమమును జయప్రదము చేయ ప్రార్థన. అలాగే, నిరపేక్షముగా జరుగనున్న ఈ శిక్షణా కార్యక్రమమునకు వదాన్యులు పూనుకొని తగు సహాయ సహకారములు కూడా అందించ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.

---

## -: సూచన :-

ఆసక్తి గల వారు, విద్యార్థుల అభ్యర్థన పత్రములను
ఆన్‌లైన్‌లో **www.sjssstrust.org** నకు
**26-04-2026** లోగా పంపగలరు. ఆ తరువాత వచ్చునవి అంగీకరింపబడవు.

---

## శిక్షణా తరగతుల దైనందిన కార్యక్రమములు

| | |
|---|---|
| **05:00 నుండి 06:00** | కాలకృత్యములు తీర్చుకొనుట, ప్రాతస్స్మరణ, స్నానము |
| **06:00 నుండి 07:00** | ప్రాత స్సంధ్యావందనము (అనుష్ఠానం) |
| **07:00 నుండి 07:30** | ప్రాతరగ్నికార్యము |
| **07:30 నుండి 08:00** | యోగాసనములు (శ్రీ వి.గోపాల్ గారి పర్యవేక్షణలో) |
| **08:00 నుండి 08:30** | ఉపాహారము |
| **08:30 నుండి 12:00** | సంధ్యావందనము, బోధనాంశములు (పాఠము) |
| **12:00 నుండి 02:00** | మాధ్యాహ్నిక సంధ్యావందనము (అనుష్ఠానం), భోజనము, విరామము |
| **02:00 నుండి 04:00** | సంస్కృత భాషా శిక్షణ మరియు తదితరములు |
| **04:00 నుండి 05:00** | బోధనాంశములు (పాఠము) |
| **05:00 నుండి 06:00** | అల్పాహారము, విరామము |
| **06:00 నుండి 07:00** | సాయం సంధ్యావందనము (అనుష్ఠానం) |
| **07:00 నుండి 08:00** | **"అద్వైతసిద్ధి రత్నాకర" "భాగవత వ్యాఖ్యాన వాచస్పతి" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారిచే సద్విషయ ప్రసంగములు** |
| **08:00 నుండి 08:30** | సాయమగ్నికార్యము |
| **08:30 నుండి 09:30** | భోజనము, పరుండబోవునప్పుడు పఠించవలసిన శ్లోకములు. |

---

## విద్యార్థులు తెచ్చుకొనవవలసినవి

1. రెండు అంగ వస్త్రములు (తుండ్లు)
2. మూడు తెల్లని లుంగీలు, డ్రాయర్లు
3. రెండు పట్టు పంచలు
4. రెండు దుప్పట్లు
5. పంచపాత్ర, ఉద్ధరిణి, హరివాణము (పళ్ళెము), విభూతి, కుంకుమ

**సెల్ ఫోన్లు తెచ్చుకోకూడదు.**

## గమనిక

పాఠములు జరుగుచున్న సమయములలో, ఆసక్తి గల అర్హులగు ఇతరులు కూడా పాల్గొని, ఆ పాఠములను అధ్యయనము చేయవచ్చును. అలాగే బోధనాంశములు జరుగు సమయములలో కూడా పాల్గొని శ్రవణం చేయవచ్చును. కార్యకర్తలుగా కూడా సహకరించవచ్చును.

## బోధనాంశములు

01) మనుష్యజన్మ యొక్క విశేషము - ప్రయోజనము.
02) ఉపనయనము అంటే ఏమిటి? దాని ప్రయోజనము.
03) ప్రాతఃకాలములో ఆచరించవలసిన విధులు.
04) స్నాన ప్రాముఖ్యత, స్నాన మంత్రములు, సంకల్పము.
05) సంధ్యావందనము ఎందుకు చేయాలి ? ప్రయోజనము ఏమిటి ?
06) సంధ్యావందనములో ముఖ్యమైన విభాగములు - వాటి వివరణ.
07) యోగాసనముల ప్రాముఖ్యత, ఆహారనియమములు.
08) ఆహారము తీసుకునేటప్పుడు పఠించవలసిన మంత్రములు, శ్లోకములు.
09) ఆహార విహార నియములు.
10) రామాయణ, మహాభారత కథలు.
11) యజ్ఞోపవీతము ఆవశ్యకత, యజ్ఞోపవీత ధారణవిధి.
12) అగ్నికార్యము, పూజావిధి, స్తోత్రములు.

### -: కార్యక్రమ స్థలము :-

**శ్రీ వేదవ్యాస పాఠశాల**

ప్లాట్ నెం.69, 70, నవోదయ ఎన్క్లేవ్,
కుంట్లూరు, హైదరాబాద్ - 501 505.
https://goo.gl/maps/
sgGkm9vuJvM2

### -: మరిన్ని వివరములకు :-

9849011009, 9704706667
9849658030, 9849983957
9492925133, 9908884411
8008391458, 9966019245

విరాళములను పంపు దాతలు చెక్కు / డ్రాఫ్ట్ ద్వారా గాని S.J.S.S.S.TRUST పేరున 1వ పేజీలో గల అడ్రస్సునకు పంపి, వాటి వివరములను sjssstrust@gmail.com కు తెలయజేసి. రశీదును పొందగలరు. నగదు రూపములో విరాళములను ఇచ్చు వారు రశీదును తప్పక తీసుకొనగలరు. ఈ సంస్థ ఆదాయపు పన్ను సెక్షన్ 80జి క్రింద నమోదు అయి ఉన్నది. కావున భూరిగా విరాళములను ఇచ్చు దాతలు ఆదాయపు పన్ను మినహాయింపును వినియోగించుకోగలరు.

బ్యాంకు వివరములు : S J S S S TRUST,
SB A/c No. 52340100002126 of Bank Of Baroda, Uppal Branch, IFSC Code : BARB0UPPALX
(Pls read it as BARB ZERO UPPALX)